కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
సోమవారం 22, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## రానున్న కురుక్షేత్రంలో మీ అండతో
# ఎంత పెద్ద వాడినైనా
# భూస్థాపితం చేస్తా

### ఆత్మీయ సమ్మేళనంలో కెసిఆర్ పాలనపై విరుచుకుపడ్డ నేతలు

- తెలంగాణలో ఏర్పడ్డ సంక్షోభాన్ని అడ్డుకోవాలంటే ఖమ్మం సభ వేదిక కావాలి ప్రొఫెసర్ కోదండరాం
- ప్రభుత్వం ఏ స్కీము ప్రవేశపెట్టిన పర్సంటేజీలు, కమిషన్ల కోసమేనని విమర్శ.. జూపల్లి కృష్ణారావు
- కెసిఆర్ కల్లబొల్లి మాటలు కప్పిపెట్టు
- 9 ఏళ్లలో ప్రజలకు దక్కింది ఏమీ లేదు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రానున్న కురుక్షేత్రంలో మీ అండతో ఎంత పెద్ద వాడినైనా భూస్థాపితం చేస్తానని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్ చేశారు. నాలుగు నెలలుగా ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలు విజయవంతం గా ముగిశాయి. దానిలో భాగంగానే ఖమ్మం నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన చివరి ఆత్మీయ సమ్మేళన సభ కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సభలో తొలుత ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది త్యాగాలతో పురుడు పోసుకుందన్నారు. ఆత్మ బలిదానాల అనంతరం ఏర్పడ్డ తెలంగాణ కుటుంబ పాలనకు బానిసై పేద ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని దానిని బయట పడేయాలంటే మనమందరం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో కురిసిన వానాలకు నష్టపోయిన రైతుల సర్వే చేపట్టాల్సిన ప్రభుత్వం అటువైపు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగాలు లేక అలమటిస్తున్న యువతకు ఈ మధ్య నోటిఫికేషన్ విడుదలతో చిన్న ఊరట లభించింది అనుకుంటే ఆ పరీక్షలు లీకేజీల పేర్లతో పేపర్లను మిగతా 2లో..





# ఆశించి కాదు
# ఆలోచనతో చేశా

- జర్నలిస్టు కుటుంబాల్లో వెలుగులు నింపాలనుకున్నా జర్నలిస్టు కాలనీకి రెండు కోట్ల నిధుల కేటాయింపు
- అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- టియుడబ్ల్యూజె (ఐజెయు) అభినందన సభలో మంత్రి అజయ్
- మంత్రికి ఘన స్వాగతం పలికిన జర్నలిస్టులు, భారీ ర్యాలీ
- గజమాలతో సత్కారం



ఖమ్మం బ్యూరో, కలెక్టరేట్, కెరటం న్యూస్

ఏదో ఆశించి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కృషి చేయలేదని వారి కండ్లలో ఆనందం చూడాలని, వారి దశాబ్దాల కలను నెరవేర్చాలని పట్టుదలతో పనిచేసి 23 ఎకరాలు కేటాయింపజేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. దశాబ్ద కాలంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా జర్నలిస్టుల ఇబ్బందులను అతి దగ్గర నుంచి చూశానని వారి రెండు దశాబ్దాల కోరికను నెరవేర్చేందుకు సహకరించిన మిగతా 2లో..

## సమాజ హితం
# మన కర్తవ్యం కావాలి..

- డా.బాలభాస్కర్ రెడ్డి బర్త్డే రోజు రక్తదానం గొప్ప కార్యం
- తలసేమియా చిన్నారులకు అండగా నిలవడం హర్షించదగిన విషయం
- ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.ప్రదీప్ కూరపాటి ప్రశంసలు
- సురక్ష, ప్రసూన, శ్రీగర్భ హాస్పిటల్స్‌లో ఘనంగా డా.బాలభాస్కర్ రెడ్డి బర్త్డే వేడుకలు



3వ పేజీలో..

## రానున్న కురుక్షేత్రంలో మీ అండతో ఎంత పెద్ద వాడినైనా

# భూస్థాపితం చేస్తా..







(మొదటి పేజీ తరువాయి..)

అమ్ముకొని యువత జీవితాలతో ఆటలాడుకోవడం జరిగిందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన అవి మధ్యలోనే ఆగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బచావో తెలంగాణ అనే నినాదం అనివార్యంగా మారిందన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమం అనంతరం ప్రొఫెసర్ కోదండరాం జేఏసీ చైర్మన్గా చేపట్టిన ఉద్యమం ప్రతి ఒక్కరికి తెలియనిది కాదన్నారు. ఆ తర్వాత ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వం యువతకు అన్యాయం చేస్తుందని ప్రశ్నించినందుకు ఆరోజు వందలాది మంది పోలీసులతో అర్ధరాత్రి మూడు గంటలకు అరెస్టు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే మట్టు పెట్టాలని చూసిన నీకు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో ఎన్ని నియోజకవర్గాల్లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తయినయో లెక్కలతో సహా చెప్పాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ భృతి ఎక్కడ కూడా ఇవ్వడం లేదన్నారు. కొత్త కొత్త స్కీములు ప్రవేశ పెడుతూ కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఎవరికి న్యాయం జరిగిందో చెప్పాల్సిన అవసరం కేసీఆర్ కి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల కుటుంబాలు దళితులు ఉంటే కేవలం సంవత్సరానికి 1000 కోట్లు మాత్రమే దళిత బంధు కి ఖర్చు చేస్తున్నారని వివరించారు. ఈటలను ఓడించేందుకు హుజురాబాద్ లో ఒక్కచోటనే 2000 కోట్లు ఖర్చుపెట్టి ఆయన్ని ఓడించాలనుకున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ పాలనలో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని స్పష్టం చేశారు. అందుకే ఈ రాక్షస పాలన నుండి ప్రజలు బయటపడాలంటే అందరం కలిసికట్టుగా పనిచేసి మూడోసారి గద్దెనెక్కనియకుండా చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చూసి కెసిఆర్ కు ఆ పార్టీ పెద్దలకు వణుకు పుడుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కెసిఆర్ పాలనకు చర్మ గీతం పాడే సమయం ఆసన్నమైందని ఇక ఆయన కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఏమి న్యాయం జరిగిందో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పథకం ప్రవేశపెట్టిన వాటిని న్యూస్ పేపర్లలో మొదటి పేజీల్లో వేసుకొని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. మాయమాటల మరాఠీని ఇక నమ్మొద్దని కెసిఆర్ పై విమర్శనాస్త్రాలు విసిరారు. మీ క్యాబినెట్ మంత్రులు పేపర్ లీకేజీల్లో ఆరోపణలు ఎదుర్కొంటుంటే వారిపై చర్యలు తీసుకోకుండా విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత నీకే చెల్లుతుందన్నారు. రైతులకు రైతుబంధు ఇస్తున్నామని చెప్పుకుంటూ ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్న సొమ్ముగా చిత్రీకరిస్తూ కేవలం కొంతమంది రైతులకే అందుతుందంటే ఏ విధంగా అర్థం చేసుకోవాలో ప్రజలు ఆలోచించాలన్నారు. ధరణి పోర్టల్ పెద్ద బోగస్ గా అభివర్ణించారు. కెసిఆర్ కు పేద ప్రజల గోస పట్టదని ఏ స్కీములో ఎంత డబ్బు వస్తుందో ఏ టెండర్లలో ఎంత కమిషన్ వస్తుందో అది మాత్రమే ఆయనకి కావాలి అని దుయ్యబట్టారు. రానున్న కురుక్షేత్రంలో ప్రజల అండతో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దతించడం ఖాయమన్నారు. ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి చేస్తున్న ఆగడాలను ఆయన ఒక్కొక్కటిగా ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. రాజ్యాధికారం ఎప్పుడు ఒక్కరి చేతిలోనే ఉండదని ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆసరాగా చేసుకుని వారికే చుక్కలు చూపించే పరిస్థితి వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రిపై బచ్చా నాయకుని నిలబెట్టి గెలిపిస్తామని శబదం చేశారు. అధికారులు, పోలీసులు ఈ ఐదు నెలలు తరువాత ఎవరైతే తమ వారిపై కేసులు, అక్రమాలకు పాల్పడ్డారు వాటన్నిటిని కక్కించే బాధ్యత శ్రీనన్న తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

# ఆశించి కాదు ఆలోచనతో చేశా



(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రులు కేటిఆర్, హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అజయ్ తెలిపారు. ఆదివారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో మంత్రి అజయ్ కు కృతజ్ఞతా పూర్వక అభినందన సత్కార సభ జరిగింది. సభకు ముందు అజయ్ కు జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సమీపం నుంచి కోయ నృత్యాలు, డప్పు బృందాలతో వందలాది మంది జర్నలిస్టులు పూలాభిషేకం చేస్తూ సభా వేదిక వద్దకు తీసుకు వచ్చారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్నడా? బిఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు మంత్రి అజయ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మంలో అనేక దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులు కనీస స్థలానికి నోచుకోకపోవడం ఇబ్బందిగా భావించానని ఎలాగైనా నివాస స్థలాన్ని ఇప్పించాలని గత సంవత్సర కాలంగా వివిధ రూపాల్లో ప్రయత్నించానన్నారు. బిపిఎల్ కింద నివాస స్థలాలను కేటాయిస్తే కేవలం 70 గజాలు మాత్రమే వస్తుందని అందుకనే దూరదృష్టితో కేసిఆర్ పేరిట సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తొలి దశలో ఐదు ఎకరాలను కేటాయించామని ముఖ్యమంత్రి కేసిఆర్ ఖమ్మం బహిరంగ సభలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు మంత్రులు కేటిఆర్, హరీష్ రావు సహాయ సహకరాలతో ఈనెల 18న కేబినెట్లో 23 ఎకరాల కేటాయింపుకు ఆమోదం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ ఇరిగేషన్ ఉన్నతాధికారులు కూడా పూర్తి సహాయ సహకరాలను అందించారని తెలిపారు. కేసిఆర్ తన మంత్రి వర్గంలో తనకు స్థానం కల్పించడం వల్లే ఈ కార్యక్రమాన్ని నెరవేర్చగలిగానని ఆయన తెలిపారు. ఇండ్ల స్థలాల కోసం మూడు దశాబ్దాలుగా టియుడబ్ల్యూజె (ఐజెయు) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పలుమార్లు ఐజెయు నాయకులు ఇండ్ల స్థలాల సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. సుదా నిధుల నుంచి రెండు కోట్ల రూపాయలను జర్నలిస్టుల కాలనీకి కేటాయిస్తున్నామని కార్పోరేషన్ నుంచి మౌళిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. నిరభ్యంతరంగా జర్నలిస్టులు ఇండ్లు నిర్మించుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని అజయ్కుమార్ కోరారు. ఖమ్మం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని అనేక అవాంతరాలను అధికమించి అసాధ్యాలు అనుకున్న అనేక పనులను సుసాధ్యం చేశామన్నారు. భవిష్యత్తులో సైతం ఖమ్మం నగరాభివృద్ధిలో ఇదే రీతి కొనసాగుతుందని జర్నలిస్టులకు అన్ని విధాలా ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా జర్నలిస్టులకు 23 ఎకరాలు కేటాయింపజేయడం అది తన నియోజక వర్గంలో జరగడం అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి అన్ని విధాలా జర్నలిస్టు మిత్రులు సహాయ సహకరాలను అందించాలని ఆయన కోరారు.

### అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనుడు అజయ్ : రాంనారాయణ

అసాధ్యాన్ని మంత్రి అజయ్ కుమార్ సుసాధ్యం చేశారని యావత్ జర్నలిస్టు సమాజం ఆయనకు రుణపడి ఉంటుందని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. మంత్రి అభినందన సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనూ జర్నలిస్టులకు ఈ విధమైన భూకేటాయింపు జరగలేదని తెలంగాణ ఏర్పా తొలిసారి ఖమ్మంజిల్లా జర్నలిస్టులకు దక్కడం వెనక మంత్రి అవిరళ కృషి, నిరంతర శ్రమ దాగి ఉన్నాయన్నా తాము ఆందోళనలు చేశామని గతంలో ఏ ప్రభుత్వం, ఏ మంత్రి కూడా ఈవిధంగా స్పందించ లేదని మాటల చూపుతానని నిరూపించారని రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టు వృత్తి ఒడిదొడుకులను ఎదుర్కొంటున్న ప్రస్తుతి.. జర్నలిస్టులకు ఓ భరోసా ఇవ్వడంలో ఆయన ముందు నిలిచారని రాంనారాయణ తెలిపారు. మొదటి నుంచి కూడా ఏదైనా అనుకుంటే సాధించే వరకు విశ్రమించని నాయకునిగా అజయ్కు పేరుందని దానిని మరోసారి నిరూపించుకున్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) మంత్రికి అన్ని వేళల వెన్నంటి నిలుస్తుందని జీవిత కాలం గుర్తుంచుకుంటామని రాంనారాయణ తెలిపారు. ఏనుగు వెంకటేశ్వరరావు అతిథులను వేదికపైకి ఆహ్వానించిన ఈసభలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు.

మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిటాల సత్యనారాయణ, యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, కెమెరామెన్ అసోసియేషన్ నాయకులు అప్పారావు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, టియుడబ్ల్యూజె ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, యూనియన్ బాధ్యులు, వివిధ పత్రికల ప్రతినిధులు, వందలాది మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. మంత్రి అజయ్ కుమార్ను రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణను జర్నలిస్టులు గజమాలతో సత్కరించారు.

# సమాజ హితం మన కర్తవ్యం కావాలి

**డా.బాలభాస్కర్ రెడ్డి బర్త్‌డే రోజున రక్తదానం గొప్పకార్యం**

**తలసేమియా చిన్నారులకు అండగా నిలవడం హర్షించదగిన విషయం**

**ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.ప్రదీప్ కూరపాటి ప్రశంసలు**

**సురక్ష, ప్రసూన, శ్రీగర్భ హాస్పిటల్స్‌లో ఘనంగా డా.బాలభాస్కర్ రెడ్డి బర్త్‌డే వేడుకలు**









ఖమ్మం బ్యూరో , మే 21, కెరటం న్యూస్

మనం ఎంత గొప్పగా బతికామన్నది ముఖ్యం కాదనీ, ప్రతీ ఒక్కరూ వారి జీవితంలో సమాజ హితం కోసం పాటుపడ్డారో వారిని ప్రజలు ఎన్నటికీ గుర్తుంచుకుంటారని ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు, తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ అన్నారు. సురక్ష, ప్రసూన, శ్రీగర్భ హాస్పిటల్స్ వైద్యులు, ప్రముఖ యూరాలజిస్ట్ డా. బాలభాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఖమ్మంలోని ఆయా హాస్పిటల్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తలసేమియా చిన్నారులకు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ డా. బాలభాస్కర్‌రెడ్డి తలసేమియా చిన్నారులకు రక్తం అందించేందుకు గాను తన పుట్టిన రోజున ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయ మన్నారు. సమాజంలోని అందరూ బాగుండాలని కోరుకునే డా.బాలభాస్కర్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని డా.ప్రదీప్‌కుమార్ ఆకాంక్షించారు. ఖమ్మం వైద్య రంగంలో తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని, ఎదుటి వారికి సాయపడాలన్న మంచి ఆశయం ఉన్న డా.బాల భాస్కర్‌రెడ్డి తమ హాస్పిటల్స్ ద్వారా మరింత మందికి తక్కువ ధరకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా డా.ప్రదీప్‌కుమార్, ప్రముఖ సంతాన సాఫల్య నిపుణురాలు, శ్రీగర్భ ఫెర్టిలిటీ సెంటర్ వైద్యురాలు డా. సుజాతారెడ్డి, ప్రముఖ ఎండీ, జనరల్ మెడిసిన్ డా. రుద్రగౌతమ్ నరేష్, ఓబీజీ గైనిక్ డా.వాసవి, తదితరులు డా.బాలభాస్కర్‌రెడ్డికి బర్త్‌డే కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

**శ్రీగర్భ, సురక్ష, ప్రసూన హాస్పిటల్స్‌లో వేడుకలు...**

డా.బాలభాస్కర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శ్రీగర్భ, సురక్ష, ప్రసూన హాస్పిటల్స్‌లో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, మేనేజర్లు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో శ్రీగర్భ, సురక్ష, ప్రసూన హాస్పిటల్స్ మేనేజర్లు, స్టాఫ్ సతీష్, శరత్, బాలు, వినయ్, సునీల్, రవి, సైదేశ్, శివ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రవేట్ ఎలక్ట్రిషన్ వైనింగ్ లైటింగ్ సోదరుల కార్యవర్గ సమావేశం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో ప్రవేట్ ఎలక్ట్రిషన్ వైనింగ్ లైటింగ్ సోదరుల కార్యవర్గ సమావేశం ఆదివారం సాయి ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ సమావేశంలో అధ్యక్షా కార్యదర్శి హసిం షరీఫ్ , గిరి మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని వాటికి అనుగుణంగా ఎలక్ట్రిషన్ యొక్క పనుల ధరలను పెంచాలని నిర్ణయం తీసుకున్నారని ఆ ధరలను మరో మీటింగ్లో వెల్లడిస్తామని తెలిపారు . కావున బిల్డర్స్ , సుతారీలు మరియు గృహ నిర్మాణలు తోటి ఎలక్ట్రిషన్లు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మహమ్మద్ , ఆర్కే చారి , మక్బూల్ , గోవిందరావు , జాకిర్ , విజయ్ కుమార్ , బద్రి , సోమయ్య , లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు .

## పేరేపల్లి గ్రామంలో శుభకార్యాల్లో పాల్గొన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

కారేపల్లి, కెరటం న్యూస్



ఆదివారం సింగరేణి మండలం పేరేపల్లి గ్రామంలో బోళ్ళ రమేష్,నిర్మల ల పుత్రిక చిరంజీవి అక్షయ రూపకు పుష్ప అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు,కారేపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ గారు,సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ షేక్ అఫ్సర్,యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ధరావత్ వినోద్ నాయక్, వైరా నియోజకవర్గ నాయకులు పాలేటి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిలి హరినాథ్,యువజన కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్,ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గుగులోత్ భీముడు నాయక్,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ టోనీ, మైనార్టీ మండల నాయకులు జానీ, కిసాన్ సెల్ నాయకులు దాసరి ఐలయ్య,యువజన కాంగ్రెస్ నాయకులుసాయి,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి

**వైరా వ్యవసాయ మార్కెట్ ఎదుట రహదారిపై రైతులు నిరసన**

**కొనుగోలు తీవ్ర జాప్యం వల్ల ధాన్యం, మొక్కజొన్న రైతులకు ఇక్కట్లు**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**కాంగ్రెస్ నాయకులు రాందాస్ నాయక్**





వైరా, కెరటం న్యూస్

ధాన్యం, మొక్కజొన్న కొనుగోలులో తీవ్ర జాప్యం వల్ల రైతులు ఇక్కట్లు పడుతున్నారు అని, శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం కు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం మొక్కజొన్న తడిసి పోయింది అని తడిసిన ధాన్యం మొక్కజొన్న పంట ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ వైరా వ్యవసాయ మార్కెట్ ఎదుట రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , కాంగ్రెస్ నియోజకవర్గ నాయ కులు మాలోత్ రాందాస్ మాట్లాడుతూ ధాన్యం మొక్క జొన్న కొనుగోలులో తీవ్ర జాప్యం వల్ల రైతులు ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు, ఇరవై రోజుల తర్వాత కూడా ధాన్యం కట్టా కావడం లేదని, మిల్లులు దయా దాక్షణయం పై ఆధారపడి ధాన్యం కొనుగోలు జరుగు తుంది అని అన్నారు . ఎండలు తీవ్రత మూలం గా ధాన్యం మొక్కజొన్న ప్రభుత్వం నిబంధనలు కట్టే తేమ శాతం చాలా తక్కువ నమోదు అవుతున్న ధాన్యం మొక్కజొన్న కొనుగోలులో ఎందుకు ఆలస్యం అవు తుంది అని ప్రశ్నించారు, వ్యవసాయ మార్కెట్లో ఉన్న ధాన్యం వర్షం కు తడిసిన అధికారులు కనీసం మార్కెట్ కు రాలేదని అధికారులు హామీ ఇచ్చే వరకు రైతులు ఉద్యమం చేస్తామని రాస్తారోకో నిర్వహించడం తో మార్కెట్ చైర్మన్ రత్నం రైతులు ఆందోళన వద్దకు చేరుకుని రైతులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు వైరా శాసనసభ్యులు రాములు నాయక్ దృష్టి కి సమస్యలు వివరించారు జిల్లా అధికారులు తో మాట్లాడి తడిసి ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వ రరావు, పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం అధ్య క్షులు మల్లెంపాటి రామారావు, నల్లమోతు వెంకట నారాయణ పైడిపల్లి సాంబశివరావు, వడ్లమూడి మధు, కామినేని రవి,చిత్తారు మురళి, పుచ్చకాయల రామయ్య, కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సి రెడ్డి,నరసింహారావు,చపిడి వెంకటేశ్వ రరావు, పమ్మి అశోక్,రైతులు సైదులు,శ్రీనివాసరావు, మల్లికార్జున్, వెంకట్ ,ఉసెన్ , తిరుపతిరావు పాల్గొన్నారు.

## భట్టికి కొనసాగుతున్న చికిత్స

**నిలకడగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోగ్యం**

**సాధారణ స్థితికి బీపీ, షుగర్ లెవెల్స్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహిస్తున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క వడదెబ్బ కారణంగా స్వల్ప అస్వస్థకు గురైన విషయం తెలిసిందే. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చెర్ల నియోజకవర్గం, నవాబ్ పేట మండలం, రుక్కంపల్లి గ్రామంలోని పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శిబిరం వద్ద ఆదివారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను పరీక్షించిన డాక్టర్ వినోద్ కుమార్ గౌడ్. స్వల్ప అస్వస్థతకు గురైన భట్టి విక్రమార్క ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని, బీపీ, షుగర్ లెవెల్స్ సాధారణ స్థాయిలో ఉన్నాయని డాక్టర్ వినోద్ కుమార్ గౌడ్ వెల్లడించారు.



## ఫలించిన స్వప్నం.. వీఆర్ఏల్లో హర్షం

**అసెంబ్లీలో వీఆర్ఏ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన కృషివలుడు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వీఆర్ఏ కమిటీ నాయకులు**

**సత్తుపల్లి, కెరటం న్యూస్**

నూతన రెవిన్యూ చట్టాన్ని ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన శాసనసభ సమావేశాలు వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు తెలపగా, శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్రామ రెవెన్యూ సహాయకులుగా వారి సేవలు గుర్తించి వీఆర్ఏలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపుతు ఇచ్చిన హామీ ప్రకారం, నేడు వీఆర్ఏల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ నాయకులు కల్లూరులో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఫలించిన వారి స్వప్నం పట్ల వీఆర్ఏల హర్షం తెలిపారు. దశాబ్ది వేడుకలు సందర్భంగా తమకు కుటుంబాలకు శుభవార్త సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ముక్తకంఠంతో వీఆర్ఏలు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెలంగాణ సర్కార్‌లో పరిష్కారం లభించిందన్నారు. రెవెన్యూ శాఖలో అరకొర వేతనంతో ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్న వారికి సీఎం కేసీఆర్ గారు దీపమయ్యారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరుతో నిర్మించిన నూతన సచివాలయంలో మొట్టమొదటి ఉద్యోగుల వీఆర్ఏల సమస్యలను తీర్చటం గొప్ప విషయం అన్నారు. 80% ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారి వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం మానవత కోణంలో రెగ్యులైజేషన్ చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విఆర్ఏ కమిటీ కో చైర్మన్ రమేష్ బహుదూర్, కన్వీనర్ దాదేమ్య, షేక్ రఫీ, వంగూరు రాము, ఉమామహేశ్వర్, షేక్ ఆజాద్, జాన్మియా, జానీ, భూక్య శ్రీను తదితరులు ఉన్నారు.

## జూన్ 4న ప్రజాగర్జను జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**చింతకాని, కెరటం న్యూస్**

దేశ ప్రజలను ధగా చేస్తున్న అసమర్ధత నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని కార్పొరేట్ దిగ్గజాలకు తొత్తుగా మారి దేశ సంపదను దోచిపెడుతూ, మతం, కులంపేరుతో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బిజెపికి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలు చివరి ఎన్నికలని , కర్ణాటక ఎన్నికల ఫలితాలతో బిజెపికి పతనం ప్రారంభమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశిరావుఅన్నారు.జూన్ 4 న జరిగే ప్రజా గర్జన జయప్రదం కోరుతూ ఆదివారం మండల పరిధిలోని బస్వాపురం, కోదుమూరు, నాగిలిగొండ, నేరడ, ప్రొద్దుటూరు గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, %౦ఎ%. జానిమియా, ఏపూరి రవీంద్ర బాబు,మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సహాయ కార్యదర్శులు దుసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, జిల్లా సమితి సభ్యులు రాసాలా మోహన్ రావు, కూచిపూడి రవి,సర్పంచ్ సుజాత మండల నాయకులు మార్గం శ్రీను, నక్కనబోయన కృష్ణ, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూన్ 4న సిపిఐ గర్జన

**కొణిజర్ల, కెరటం న్యూస్**




ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కోనమనేని సాంబశివరావు పిలుపునిచ్చారు ఆదివారం తనికెళ్ళ కొణిజర్ల పెద్ద మునగాల గ్రామాలలో జరిగిన సీపీఐ ఏరియా సమావేశాల్లో ఆయన పాల్గొన ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వంలో దేశంలో ప్రజలకి అనేక ఇబ్బందులు పాలవుతున్నారని వారు ఆరోపించారు నోట్ల రద్దు ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ ప్రజలపై భారాలు మోపుతూ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడని వారు విమర్శించారు రైతులకు పంటలు గిట్టుబాటు ధర రుణమాఫీ పంటల బీమా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే వరకు ప్రభుత్వాలపై పోరు తప్పదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఎర్రబాబు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ఎస్ టి యు జిల్లా నాయకులు గడల శ్రీనివాసరావు గోపాలరావు గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్ సిపిఐ నాయకులు వెంపటి పరశురాములు కట్ల సత్యం గడల శ్రీను మాచర్ల నాగభూషణం లక్ష్మీనారాయణ యాస వెంకటేశ్వర్లు స్వర్ణ రమేష్ కంపసాటి వెంకన్న మునిగ కోటి తోటపల్లి సీతారాములు గుడ్డ గొర్ల శ్రీను సోమయ్య అర్చన శ్రీను పిట్టల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తాం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**శాస్త్ర సాంకేతిక టెక్నాలజీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన యోధుడు**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... ఇందిరాగాంధీ హత్య అనంతరం దేశం విచ్ఛిన్నకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి రావడంతో ఎంతోమందిని మేధావులు రాజీవ్ గాంధీతో మంతనాలు జరిపి ఆయన్ను పార్టీకి దేశానికి నాయకత్వం వహించవలసిందిగా కోరడంతో ఆయన రాజకీయా రంగ ప్రవేశం చేశారని తెలిపారు. విజన్ 2020 పేరుతో అత్యాధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. అంతే కాకుండా గ్రామ సీమలే దేశానికి స్వర్గసీమలుగా భావించి గ్రామాల అభివృద్ధికి 73 74 రాజ్యాంగ సవరణలు చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేశారని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో యువతే సరైన నాయకులను ఎన్నుకోవాలని వయోజన ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కు మార్చారని తెలిపారు. దేశం కోసం తన తల్లి ప్రాణాలు అర్పించిన లెక్కచేయకుండా ప్రజల కోసం దేశ క్షేమం కోసం పార్టీ పగ్గాలు చేతపట్టి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు అండదండగా నిలిచారని కొనియాడారు.



అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ఆ నాడు వేసిన పునాదులే నేటి యువత దేశ విదేశాలలో టెక్నాలజీ రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని అని ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన తనయుడు రాహుల్ గాంధీని ప్రధాని పీఠం ఎక్కించేంతవరకు ప్రతి ఒక్కరూ పోరాడాలని అదే రాజీవ్ గాంధీ కి నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం గాంధీ నగరం లోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసినారు,

ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహాక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్,వైరా %ాణవీ% కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్,రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర సేవాదళ్ అధ్యక్షులు గౌస్, కొట్టెముక్కల నాగేశ్వరావు,గడ్డం వెంకటయ్య, అవేజ్, హనుమంతరావు, మహమూద్, ముజా హిద్, బండి నాగేశ్వర్రావు, నాగటి చంద్రం, యస్ కె బాబు, మోహన్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజే(టీజేఎఫ్)

**సొసైటీ కీ భూమి బదలాయింపులో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారుల పాత్రను ప్రశంసించిన టియుడబ్ల్యూజే.**

**విలువైన భూమి మీకు దక్కింది, అందరూ సొంత ఇల్లు కట్టుకోవాలని ఆకాంక్షిస్తున్న.:- కలెక్టర్ వీపి గౌతమ్**

**గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇండ్లు నిర్మించుకోండి.- కలెక్టర్**

**అధికారిక ప్రక్రియలో అన్నివేళలా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటా :- కలెక్టర్ వీపి గౌతమ్**



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

జర్నలిస్టుల రెండు దశాబ్దాల కల సహకారమవుతున్న వేళ ఇందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ (ఐఏఎస్ )కి , జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ కి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) బృందం కృతజ్ఞతలు , ధన్యవాదాలు తెలిపింది. సమీకృత కలెక్టర్ వారి కార్యాలయంలో



అధికారులను కలిసి శాలువా, పుష్పగుచ్ఛం , యూనియన్ మెమెంటో తో వారిని సత్కరించింది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పట్టుదలతో ఇళ్ల స్థలాల అంశాన్ని ముందుకు తీసుకెళ్లగా, అధికారిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ విపి గౌతమ్, అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ గారు వేగంగా నిర్వహించారని టీయూడబ్ల్యూజే కొనియాడింది. ఇద్దరు జిల్లా అధికారుల సహాయ, సహకారాలు లేకుంటే ఇంతటి బృహత్ కార్యక్రమం విజయవంతం కాలేదని , పెద్ద మనసుతో సహకరించినందుకు సదా రుణపడి ఉంటామని, వందలాదిమంది జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు కలెక్టర్ గారిని టియుడబ్ల్యూజే సన్మానించింది. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే బృందంతో ముచ్చటించిన కలెక్టర్ వి.పి గౌతమ్ మీకు అత్యంత విలువైన భూమి దొరికింది . దాన్ని సద్వినియోగం చేసుకోండి. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం అందజేసేలాగా టియుడబ్ల్యూజే కృషి చేయాలని ఆయన సూచించారు. ఒక గేటెడ్ కమ్యూనిటీ లాగా జర్నలిస్టులు అందరూ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తన హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అధికారిక ప్రక్రియలో గాని, ఇళ్ల స్థలాల పంపిణీలో గానీ, తాను పూర్తిస్థాయి సహాయ , సహకారాలు అందిస్తానని , జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని కలెక్టర్ గౌతం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి , ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు సాంబశివరావు , ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి , టెంజు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , టెంజు జిల్లా కార్యదర్శి రజినీకాంత్, యూనియన్ నాయకులు రాఘువ , భాస్కర్, గుద్దేటి రమేష్ , జగదీష్ , చక్రవర్తి , రాంబాబు, జానీ పాషా, కోటేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడకు టీడబ్ల్యూజేఎఫ్ కృతజ్ఞతలు

**రూరల్ జర్నలిస్టులకూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి**

**విధివిధానాలు ప్రకటించాలి..తదుపరి ప్రక్రియ వేగవంతం చేయాలి..**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కృతజ్ఞత సభకు సంఘీభావం**

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా కేంద్రం జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పంపిణీకి 23 ఎకరాలు కేటాయించి, మంత్రివర్గం ఆమోదం పొందేలా కృషి చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కృతజ్ఞతలు తెలిపింది. గ్రామీణ జర్నలిస్టులకూ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా దృష్టి సారించాల్సిందిగా మంత్రిని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ వినతిపత్రం సమర్పించింది. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జడ్పీ మీటింగ్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మంత్రి అజయ్ కు జర్నలిస్టుల కృతజ్ఞత సభకు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంఘీభావం ప్రకటించింది. ఈ



సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాకారానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ప్రక్రియను కూడా అత్యంత వేగంగా పూర్తి చేసి త్వరగా ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసేలా కృషి చేయాల్సిందిగా కోరారు. ఇళ్ల స్థలాల పంపిణీ పై ఇప్పటికీ రకరకాల ఊహాగానాలు ఉన్నాయి. ఇవి నివృత్తి అయ్యేలా ముందుగా విధివిధానాలను ప్రకటించాలని విన్నవించారు. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హామీ మేరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. వ్యత్యాసాలు లేకుండా అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని విన్నవించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు సాతుపాటి రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు శాబాదు కరుణాకర్ రెడ్డి, వి. అంజయ్య, బి. వెంకటేశ్, కె.శివారెడ్డి, చేబ్రోలు నారాయణ, డి. రవికుమార్ తదితరులు ఉన్నారు.



# సుడా నిధులు రూ.57 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని పలు డివిజన్ లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. సుడా నిధులు మొత్తం రూ. 57 లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజీతో నిర్మించిన సీసీ రోడ్స్ ను వారు ప్రారంభించారు. నగరంలోని 5వ డివిజన్ బాలాజీ నగర్ లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ ను ప్రారంభించారు. నగరంలోని 6వ డివిజన్ ఖానాపూరంలో రూ.37 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మున్సిపల్ కార్పొరేటర్ లు నాగండ్ల కోటి, నాయకులు రమేష్, తొట్టి కొమరయ్య, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్, తదితరులు ఉన్నారు.

# మున్నేరుపై కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి. సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం మున్నేరుపై కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ మరియు శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ ఇమామ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం మున్నేరు బ్రిడ్జిని నిర్మించాలని కేసీఆర్ ముఖ్యమంత్రి గారు జనవరిలోనే జీవోను విడుదల చేయడం జరిగింది కానీ ఇంత మటుకు పనులు ప్రారంభం కాలేదు వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు అంతేకాకుండా ఖమ్మం సుందరయ్య నగర్ లో గొల్లపాడు కాలువ పనులు సకాలంలో పూర్తి కావడం లేదు. పార్కులు చుట్టూ రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు పార్కు చుట్టూ సిసి రోడ్లు వేయాలని అలాగే మిగిలి ఉన్న గోలపాడు పూర్తి చేయాలని అలాగే 57 సంవత్సరాలు నిండిన వారందరికీ ఆసరా పెన్షన్ అప్లై చేసుకోవడానికి స్లాట్లు తెరవాలని అలా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, తుషాకుల లింగయ్య, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, బండారు వీరబాబు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు నాయిని నరసింహారావు, సారంగి పాపారావు, షేక్ మస్తాన్, గబ్బెటి పుల్లయ్య, షేక్ ఖాసిం పాల్గొన్నారు.